“పునరుథ్థాన దినమున నరకాగ్నిలో అందరికంటే తక్కువ శిక్ష విధించబడిన వ్యక్తితో అల్లాహ్ ఇలా అంటాడు: “నీ వద్ద భూమిపై ఉన్న ప్రతి వస్తువూ ఉన్నట్లైతే, వాటన్నింటినీ ఈ శిక్ష నుండి విముక్తి పొందుట కొరకు చెల్లించుకుంటావా?” అని. దానికి అతడు “అవును, చెల్లించుకుంటాను

అనస్ ఇబ్న్ మాలిక్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి
వసల్లం ఇలా పలికినారు: “పునరుథ్థాన దినమున నరకాగ్నిలో అందరికంటే తక్కువ శిక్ష విధించబడిన వ్యక్తితో అల్లాహ్ ఇలా అంటాడు: “నీ వద్ద భూమిపై ఉన్న ప్రతి వస్తువూ ఉన్నట్లైతే, వాటన్నింటినీ ఈ శిక్ష నుండి విముక్తి పొందుట కొరకు చెల్లించుకుంటావా?” అని. దానికి అతడు “అవును, చెల్లించుకుంటాను” అంటాడు. అపుడు ఆయన
ఇలా అంటాడు: “నీవు ఆదము యొక్క వెన్నులో ఉన్నపుడు ఇంత కంటే చాలా తేలికైన విషయాన్ని అడిగాను – నాకు ఎవ్వరినీ, దేనినీ సాటి కల్పించకు (నన్ను తప్ప ఇతరులను అరాధించకు)
అని. కానీ నీవు ఇతరులను నాకు సాటి కల్పించడాన్ని నిరాకరించలేదు. అది తప్ప మరేమి చేయడానికి నిరాకరించావు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: నరకం లోనికి ప్రవేశించిన తరువాత అక్కడ చాలా తక్కువ శిక్ష పడి, ఆ శిక్షను అనుభవిస్తున్న వానితో సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా అంటాడు: నీ దగ్గర ఈ ప్రపంచం మొత్తం మరియు అందులో ఉన్న ప్రతిదీ ఉన్నట్లైతే, ఈ శిక్ష నుండి విముక్తి పొందడానికి దానిని మొత్తం ఇచ్చివేస్తావా? దానికి అతడు: “అవును, ఇచ్చివేస్తాను” అంటాడు. అపుడు అల్లాహ్ ఇలా అంటాడు: ఆదం వెన్నెముకలో ఉన్నపుడు అంటే మీ నుండి ఒడంబడిక తీసుకున్నపుడు, దీనికంటే చాలా తేలికైనది – నాకు ఎవరినీ మరియు దేనినీ సాటి కల్పించకు (కేవలం నన్ను మాత్రమే ఆరాధించు) – అని ఆదేశించాను. కానీ నేను నిన్ను ఈ ప్రపంచం లోనికి తీసుకు వచ్చినప్పుడు నీవు బహుదైవారాధనను తప్ప ప్రతిదానినీ నిరాకరించావు.

http://sunnah.global/hadeeth/te/show/8315